క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల తనిఖీ



పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డీపీఓ సురేష్‌మోహన్

మఠంపల్లి : పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మండలంలోని చౌటపల్లిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను బుధవారం జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌మోహన్ తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, భోజన వసతి తదితర ఏర్పాట్లపై మండల అధికారులతో చర్చించారు. ఎలాంటి అసౌకర్యాలు లేకుండా పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని సూచించారు. అదేవిధంగా స్థానికంగా గల అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి చిన్నారులతో ఆయన మాట్లాడారు. ఆయన వెంట ఎంపీడీఓ మామిడి జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న వాసవీ క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో వాసవీ, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రాన్ని వాసవీ క్లబ్ డిస్ట్రిక్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చలివేంద్రాన్ని ప్రజలు, ప్రయాణికులు, చిరు వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వాసవీ, వనిత క్లబ్ నర్సింహారావు, ప్రసన్న లక్ష్మి, సభ్యులు లావణ్య, లక్ష్మణ్, శ్రీలత, శ్రీనివాసరావు, శ్రీనివాస్, సబిత, జ్యోతి, సత్యనారాయణ, పరమేశం, రాము, ధనుంజయనాయుడు, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్, గోవింద్ తదితరులు ఉన్నారు.

రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన



ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కపూర్యతండా గ్రామస్తులు

గరిడేపల్లి : మండలంలోని కపూర్యతండాలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి బుధవారం గ్రామపెద్దలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. గ్రామస్తుల సహకారంతో రూ.20 లక్షల అంచనా వ్యయంతో ఆలయం నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థల దాతలు, పురోహితులు రాయప్రోలు శ్రీరామయ్య శర్మ బృందం, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో మండల టాపర్‌కు అభినందన



ముక్కా చరణ్‌సాయిగౌడ్‌ను సన్మానిస్తున్న సీపీఐ నాయకులు

చిలుకూరు : పదవ తరగతి ఫలితాల్లో చిలుకూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మండల టాపర్‌గా నిలిచిన చిలుకూరుకు చెందిన ముక్కా లక్ష్మీనారాయణ కుమారుడు చరణ్‌సాయిగౌడ్‌ను బుధవారం సీపీఐ నాయకులు సన్మానించి అభినందించారు. కష్టపడి చదివి ఊరుకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డా నారాయణరావు, మాజీ జెడ్పీటీసీ గన్నా చంద్రశేఖర్, నాయకులు మండవ వెంకటేశ్వర్లు, సాహెబ్ అలీ, చిలువేరు ఆంజనేయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సన్మానం



విద్యార్థినిని సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

గరిడేపల్లి : నేరేడుచర్లలోని అంజలి స్కూల్‌లో చదువుతూ పదో తరగతిలో 10 జీపీఏ సాధించిన మండల కేంద్రంలో పేద కుటుంబానికి చెందిన పైడమర్రి యశస్వినిని ఆర్యవైశ్య సంఘం నాయకులు బుధవారం సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి అంజయ్య, వరప్రసాద్, వీరప్రసాద్, సతీష్, సురేష్, ప్రసాద్, రాజశేఖర్, రమ్య తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా మేడే వేడుకలు

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో బుధవారం ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని (మేడే) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్షలు, వివిధ పార్టీల అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జెండాలు ఎగురవేశారు. పలు చోట్ల నాయకులు, కార్మికులు ర్యాలీ తీశారు. కార్మికుల హక్కుల కోసం పోరాడి అసువుల బాసిన వీరులకు నివాళులు అర్పించారు. వేడుకల్లో ఆయా సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



హుజూర్‌నగర్‌లో ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగన్న, నాయకులు



హుజూర్‌నగర్‌లో సీపీఐ జెండా ఆవిష్కరిస్తున్న ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, కార్మికులు



మఠంపల్లి: జెండా ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు



పాలకవీడులో..



మునగాలలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..



కోదాడరూరల్ : ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ సభ్యుడు లక్ష్మీనారాయణరెడ్డి, తదితరులు



నేరేడుచర్లలో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు



నడిగూడెంలో జెండా ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ నాయకులు



హుజూర్‌నగర్‌రూరల్ : శ్రీనివాసపురంలో చలివేంద్రం ప్రారంభిస్తున్న ట్రాక్టర్స్ యూనియన్ సభ్యులు



చిలుకూరులో జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు దొడ్డా నారాయణరావు, గన్నా చంద్రశేఖర్



గరిడేపల్లిలో సీపీఐ జెండా ఎగురవేస్తున్న నాయకులు, కార్మికులు



కోదాడరూరల్ : కోదాడ కోర్టు ఆవరణలో కార్మిక చట్టాలపై అవగాహన కల్పిస్తున్న జడ్జి శ్యాంసుందర్



మఠంపల్లి : యాతవాకిళ్లలో జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్‌కేవీ నాయకులు



మేళ్లచెరువు : సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ



నేరేడుచర్ల : గంటవారిగూడెంలో అమరవీరులకు నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు



మునగాల: జగన్నాథపురంలో సీపీఎం ఆధ్వర్యంలో..



నేరేడుచర్లలో బీఆర్‌ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో..



గరిడేపల్లిలో సీపీఎం జెండా ఎగురవేస్తున్న నాయకులు, కార్మికులు

రేపు చిలుకూరులో కాంగ్రెస్ ఎన్నికల ప్రచార ర్యాలీ



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీత వెంకటేశ్వర్లు

చిలుకూరు : మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించబోయే కాంగ్రెస్ పార్టీ మండల సమావేశం, ప్రచార ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు కీత వెంకటేశ్వర్లు, పింద్రాతి హనుమంతరావు కోరారు. బుధవారం చిలుకూరులో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. చిలుకూరులో నిర్వహించబోయే ర్యాలీ, సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, నల్ల గొండ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు నడిగూడెంలో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ ప్రచారం

నడిగూడెం : ఈ నెల 13న పార్లమెంటు ఎన్నిల సందర్భంగా గురువారం నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి నడిగూడెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి బుధవారం తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి పాల్గొననున్నట్లు తెలిపారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రచార సభను జయప్రదం చేయాలి



ప్రచార సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మునగాల : మండల కేంద్రంలో గురువారం జరిగే నల్లగొండ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి ప్రచార సభను జయప్రదం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి కోరారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిలో సభ ప్రాంగణాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రచార సభ సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమవుతుందని, ప్రచార సభలో మంత్రి ఎస్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి పాల్గొననున్నట్లు తెలిపారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు నల్లపాటి శ్రీనివాస్, కొలిశెట్టి బుచ్చిపాపయ్య, ఎండి.రషీద్, కాసర్ల కోటయ్య, మట్టయ్య, ఈదారావు, బిట్టు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎండలకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలి



మండల స్థాయి అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ ఆంజనేయులు

మునగాల : సూర్యాపేట జిల్లాలో ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎండల తీవ్రతపై బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎండకు చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు బయటకు రావద్దని సూచించారు. ఎండదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు వివరించాలని కోరారు. ఉపాధి హామీ కూలీలు 11 గంటల లోపు ఇళ్లకు చేరాలని సూచించారు. రైతులు వరికొయ్యలకు నిప్పు పెట్టొద్దని, అలా చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ కె.రమేష్ దీనదయాళ్, ఎస్‌ఐ వెంకన్నగౌడ్, వ్యవసాయాధికారి అనిల్‌కుమార్, ఏపీఎం శైలజ, ఆర్‌ఐ రాధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరికొయ్యలకు నిప్పు పెడితే అనర్థాలు

మునగాల : వేసవిలో వరికొయ్యలకు నిప్పు పెడితే అనర్థాలు సంభవిస్తాయని మండల వ్యవసాయాధికారి బి.అనిల్‌కుమార్ తెలిపారు. ఈమేరకు బుధవారం మండలంలోని కొక్కిరేణి గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతులకు అవగాహన కల్పించి మాట్లాడారు. వరికొయ్యలకు నిప్పు అంటించడంతో గ్రామాల్లోని హరిత హారం చెట్లు, పండ్ల తోటలు, వ్యవసాయ మోటార్లు తగులబడుతున్నాయన్నారు. అంతేకాకుండా భూమి సారం కోల్పోతుందని, భూమిలో కార్బన్ శాతం తగ్గుతుందని తద్వారా మొక్కలకు అందాల్సిన పోషకాలు అందవని తెలిపారు. వరినాట్లు వేసే ముందు వేస్ట్ డీ కంపోజర్‌ను నీటిలో వదిలితే గడ్డి 20 రోజుల్లో కుళ్లిపోతుందని తెలిపారు. పొలంలో మిగిలి ఉన్న గడ్డి, కొయ్యకాళ్లను తగులబెట్టకుండా రోటివేటర్‌తో దున్ని సూపర్‌ఫాస్పేట్ చల్లితే అనతికాలంలో మురిగిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, ఏఈఓలు షేక్ ముస్తఫా, భవానీ, కార్యదర్శి కృష్ణ, రైతులు పాల్గొన్నారు.



కొక్కిరేణిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి అనిల్‌కుమార్

దేశ లౌకిక ప్రజాస్వామ్యానికి బీజేపీ ప్రమాదకరం

భానుపురి (సూర్యాపేట) : భారతదేశ లౌకిక ప్రజాస్వామ్యానికి బీజేపీ ప్రమాదకరమని తెలంగాణ జన సమితి సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుంట్ల ధర్మార్జున్ అన్నారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2014 పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన మోదీ ప్రజలకు హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. జీఎస్టీని తీసుకొచ్చి పన్నుల పేరుతో చిన్న వ్యాపారులను ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. కొత్తగా ఉద్యోగ అవకాశాలు మెరుగుపర్చకుండా కేంద్ర ప్రభుత్వ సంస్థల్లోని లక్షల ఉద్యోగులను వీఆర్‌ఎస్ పేరుతో తొలగించిందన్నారు. సమావేశంలో కిరణ్, కృష్ణారెడ్డి, గోపి, సుమన్‌నాయక్, మధుసూదన్‌రెడ్డి, జాటోత్ శ్రీను, సుదీర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా రామకృష్ణారెడ్డి



రామకృష్ణారెడ్డిని సత్కరిస్తున్న సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు

మునగాల : తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా మునగాల మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన ఆ అసోసియేషన్ నాయకుడు ఆర్.రామకృష్ణారెడ్డి నియమితులయ్యారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. గతంలో జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న నారాయణ రామచంద్రారెడ్డి అనారోగ్యానికి గురై మృతి చెందడంతో తిరిగి తనను ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం రామకృష్ణారెడ్డిని రాష్ట్ర, జిల్లా నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీఎస్‌సీఏ రాష్ట్ర కార్యదర్శి ముసుకుల గోవిందరెడ్డి, కాకి మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దండు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఎలక్ట్రీషియన్స్ కార్యవర్గం ఎన్నిక

నడిగూడెం : ఎలక్ట్రీషియన్స్ మండల నూతన కార్యవర్గాన్ని మండల కేంద్రంలో బుధవారం జరిగిన మండల స్థాయి సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బోరుగడ్డ థామస్, ప్రధాన కార్యదర్శి యలక లోకేష్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా చిలక ప్రసాద్, మీర్జా పాషా, కోశాధికారిగా నక్క గంగరాజు, సలహాదారుడిగా చారాల శ్రీనివాసాచారి, 10 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

రాయితీపై ఇంటి పన్ను వసూలు

సూర్యాపేట : ప్రభుత్వం ఏప్రిల్ 30లోపు ఇంటి పన్ను చెల్లించిన వారికి 5శాతం రాయితీ ఇవ్వడంతో సూర్యాపేట మున్సిపాలిటీలో రూ.4కోట్ల 97లక్షలు వసూలైనట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ బుధవారం తెలిపారు. 2023–24ఆర్థిక సంవత్సరం 5శాతం రాయితీపై గృహ యజమానుల నుంచి రూ.4కోట్ల 42లక్షలు వసూలు చేశామన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

- రిటైర్డు ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్

హుజూర్‌నగర్ : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం అని నల్లగొండ ఎంపీ స్వతంత్ర అభ్యర్థి, ప్రజాస్వామ్య ఫోరం కన్వీనర్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం హుజూర్‌నగర్‌లో ఆయన కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. రాజ్యాంగం ప్రజలకు కల్పించిన ఓటు హక్కును ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉపయోగించాలని అన్నారు. ఓటును డబ్బు, మద్యానికి అమ్ముకోకుండా మంచి నాయకుడిని ఎన్నుకోవాలని ఆయన సూచించారు. లోక్‌సభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి అయిన తనను ప్రజలు ఆశీర్వదించి ఎంపీగా గెలిపిస్తే ప్రజా గొంతుకగా, అందరికీ అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. యువకులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, మహిళలు ఆలోచించి తనకు ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి పరామర్శ

గరిడేపల్లి : మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ కడియం స్వప్న తండ్రి తాటి నర్సిరెడ్డి మృతి చెందారు. బుధవారం ఎంపీటీసీ కడియం స్వప్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డితో పాటు కుటుంబసభ్యులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కొప్పుల సైదిరెడ్డి, మారిపెద్ది శ్రీనివాస్, జక్కుల నాగేశ్వరరావు, బెల్లంకొండ అమర్, ఉపేందర్, నరసింహారావు, అప్పిరెడ్డి, పార్థసారధిరాజ్, మాశెట్టి శ్రీహరి, పెండెం వీరయ్యగౌడ్, ప్రధాని సైదులు, లచ్చయ్య, రామకృష్ణ, నగేష్, గోపాల్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని శ్రీనివాసపురంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కట్టా వెంకటేశ్వరరావు, సైదులు కుటుంబాలను బుధవారం బీఆర్‌ఎస్ మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పరామర్శించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మాజీ సర్పంచ్ పత్తిపాటి రమ్యానాగరాజు, పట్టణ కార్యదర్శి బెల్లంకొండ అమర్‌గౌడ్, దొడ్డా నర్సింహారావు, మాశెట్టి శ్రీహరి, పచ్చిపాల ఉపేందర్, గోపి, వెంకటరెడ్డి ఉన్నారు.



గరిడేపల్లి : నర్సిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తదితరులు

మూగజీవాల దాహార్తి తీరుస్తూ..

మునగాల : ప్రస్తుత వేసవిలో భూగర్భ జలాలు ఇంకిపోయి బోర్లు, బావులు ఎండిపోవడంతో నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మూగజీవాలు కూడా తాగునీటి కోసం అల్లాడుతున్నాయి. ఈ క్రమంలో మునగాల మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన రైతు ముసుకుల సైదిరెడ్డి పశువుల దాహార్తి తీర్చేందుకు ముందుకొచ్చారు. తన వ్యవసాయ భూమిలోని బోరు నుంచి కొద్ది దూరంలో ఉన్న ముక్త్యాల బ్రాంచి కాలువలోకి పైపు ద్వారా ప్రతిరోజూ రెండు గంటల పాటు నీరు పెట్టి మేతకు వచ్చిన పశువులకు తాగునీరు అందిస్తున్నాడు. దీంతో సైదిరెడ్డిని స్థానిక రైతులు అభినందిస్తున్నారు.



ముకుందాపురంలో బోరు ద్వారా పశువులకు తాగునీరు పెడుతున్న సైదిరెడ్డి